నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కుభీర్ : మండలంలోని పార్డి(బి) గ్రామ పాఠశాల విద్యార్థులకు గురువారం రాష్ట్రీయ గ్రామీణ సంకల్పిత మిషన్, తెలంగాణ సాగర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సాగర్ నవీన దంపతులు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని మంచి ఫలితాలు తీసుకొచ్చి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ సాగర సంఘ కోశాధికారి శంకర్, రఘునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగిశెట్టి వెంకటేశ్వర్, సాగర సంఘం సభ్యులు విఠల్, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.



శ్మశాన వాటిక పనులు నిలిపేయాలని వినతి

బోథ్ : మండలంలోని కుచులాపూర్ శివారు వెంకటేశ్వర మందిరం వద్ద సాయినగర్‌వాసులు తలపెట్టిన శ్మశాన వాటిక సర్వే పనులు వెంటనే ఆపేయాలని గురువారం కుచులాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సుభాష్‌చందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్మశాన వాటిక స్థలం కుచులాపూర్ గ్రామ శివారులో ఉందని, అంతే కాకుండా అక్కడ ఊరు పొలిమేర దేవత ఉందని, అక్కడ ప్రతి సంవత్సరం దసరా రోజు పూజలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోము భోజారెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమోహన్, గ్రామస్తులు మల్లయ్య, సిరిపురం దాసు, స్వామి, చిల్కూరి నారాయణరెడ్డి, రమేష్, దత్తు, నారాయణ పాల్గొన్నారు.



తేమతోనే పేచీ..!

- మార్కెట్‌లో మద్దతు ధర లభించక అవస్థలు
- తేమ 12శాతం కొనుగోలుకు సీసీఐ నిరాకరణ
- తక్కువ ధర నిర్ణయించిన ప్రయివేటు వ్యాపారులు
- గత్యంతరం లేక తక్కువకే విక్రయిస్తున్న అన్నదాతలు
- పండించిన పంటకు ప్రతిఫలం దక్కడం లేదని దిగులు

ఆదిలాబాద్ మార్కెట్‌లో పత్తి రైతులకు తేమతోనే పేచీ నెలకొంది. తేమ నిబంధన కారణంగా మార్కెట్‌లో మద్దతు ధర లభించక ఆందోళన చెందుతున్నారు. కొనుగోళ్లు ప్రారంభమై వారం గడుస్తున్నా ఇప్పటికీ ధరలో ఆశించిన మార్పులు రావడం లేదు. తేమ 12శాతం దాటితే ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ కొనుగోలుకు నిరాకరించడం.. ప్రయివేటు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ నిర్ణయించడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రకృతి సహజంగా సంభవించే వాతావరణ పరిస్థితుల కారణంగా పత్తిలో తేమ అధికంగా చూపించడంతో మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చిన రైతులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల సాకుతో సీసీఐ కొనుగోలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ప్రయివేటుకు విక్రయించాల్సి వస్తోంది. ఫలితంగా క్వింటాల్‌కు భారీగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో పండించే పత్తిని దేశీయంగా ఎనలేని డిమాండ్ ఉంటుంది. పింజ పొడవు రకం కావడంతో ఇక్కడి పత్తికి వివిధ మార్కెట్‌లో మంచి ప్రాధాన్యం లభిస్తుంది. కానీ పండించిన రైతులకు మాత్రం ఆదిలాబాద్ మార్కెట్‌లో సరైన ధర లభించడం లేదు. కొనుగోళ్ల ప్రారంభమై వారం గడిచినా ధరలో మార్పులు రావడం లేకపోగా.. ప్రయివేటు వ్యాపారులు కేవలం రోజూ రూ.10చొప్పున పెంచుతూ మమ అనిపిస్తున్నారు. కేంద్రప్రభుత్వం పత్తి క్వింటాల్‌కు రూ.7521 ధర నిర్ణయించగా..తేమ 8నుంచి 12శాతంగా నిర్ణయించింది. కానీ ప్రయివేటు వ్యాపారులు మాత్రం క్వింటాల్‌కు మద్దతు ధర కంటే తక్కువగా రూ.7150గా నిర్ణయించారు. తేమ అధికంగా చూపించడం కారణంగా సీసీఐ కొనుగోలుకు నిరాకరించడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ప్రయివేటుకు విక్రయిస్తున్నారు. పత్తిలో సహజంగా 15 నుంచి 18శాతం వరకు చూపించడంతో ప్రయివేటులో 8శాతం దాటితే కిలో చొప్పున కోత విధిస్తున్నారు. అసలే ప్రయివేటులో తక్కువ ధర ఉండగా.. ఆపైగా తేమ పేరిట ధరలో కోత విధించడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. క్వింటాల్‌కు ఒక్కో రైతు రూ.700 నుంచి రూ.వెయ్యి వరకు నష్టపోవాల్సి వస్తోంది. శ్రమకోర్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర అటుంచితే..కనీసం మద్దతు ధర కూడా దక్కడం లేదని తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

తేమతోనే అసలు సమస్య..!

ఆదిలాబాద్ మార్కెట్‌లో తేమ నిబంధన రైతుల పాలిటశాపంగా మారుతోంది. ప్రస్తుతం జిల్లాలో 80,663 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు జరగగా.. ఇందులో సీసీఐ 1252 మంది రైతుల వద్ద నుంచి 24,551 క్వింటాల్‌లు కొనుగోలు చేసింది. ప్రయివేటు వ్యాపారులు 3019 మంది రైతుల నుంచి 56,111 క్వింటాల్‌ల వరకు కొనుగోలు చేశారు. ఈ లెక్క చూస్తేనే రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 12శాతం తేమ దాటితే సీసీఐ కొనుగోలు చేయకపోవడంతో ప్రయివేటులో విక్రయించాల్సి వస్తోంది. సుమారు 2వేల మంది రైతులు సీసీఐకి కాకుండా ప్రయివేటులో విక్రయించి



తక్కువ ధర పొందాల్సి వచ్చింది. ఉదాహరణకు 10క్వింటాల్‌కు మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతులు తేమ నిబంధన కారణంగా రూ.700వరకు కోత విధించినా సుమారు రూ.7వేల వరకు నష్టపోవాల్సి వస్తోంది. ఇలా అనేక మంది రైతుల పరిస్థితి ఇలాగే మారింది. పెట్టుబడి రూపంలో ఎకరానికి రూ.40వేల వరకు ఖర్చు చేస్తున్న రైతులకు 8క్వింటాల్‌ల దిగుబడి వస్తే మార్కెట్‌లో మద్దతు ధర లభించకపోవడంతో మిగులు అనేది ఉండటం లేదని చెబుతున్నారు. దీనికంతటికీ తేమ నిబంధన విధించడమే కారణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సహజంగానే కొత్త పత్తిలోనూ తేమ ఉంటుందని.. ఆరబెట్టి తీసుకొచ్చినా కొంత మేర అయినా చూపిస్తుందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ తేమ నిబంధన పూర్తిగా ఎత్తివేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని రైతులు, రైతు సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఈ నిబంధనకు నిరసనగా ఈ నెల 11న నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.

తేమ నిబంధనతో రైతులకు నష్టం : బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు



ఆదిలాబాద్ జిల్లాలో వాతావరణ పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఈ కాలంలో సహజంగానే పత్తిలో తేమ చూపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ తేమ నిబంధనను పూర్తిగా తొలగించాలి. ఈ నిబంధన తొలగించాలని ఈ నెల 11న నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం.

తీరిన రేషన్ కష్టాలు



నవతెలంగాణ-బేల

ఎన్నో ఏళ్లుగా సుమారు 5కిలో మీటర్ల దూరం నుంచి రేషన్ తెచ్చుకోవడానికి అష్టకష్టాలు పడిన మండలంలోని దుబ్బగుడ, సాస్‌తండా, టెమ్రిగూడ గ్రామస్తుల రేషన్ కష్టాలు ఎట్టకేలకు తీరాయి. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి కృషితో ఆదివాసీ గూడాల ప్రజల రేషన్ కష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీ అమాయక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన కర్తవ్యంగా భావించి సైద్‌పూర్ గ్రామంలో ఉన్న రేషన్ షాప్ ద్వారా దుబ్బగూడలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయించారు. అధికారుల సాయంతో రేషన్ షాపు సబ్ సెంటర్ ఏర్పాటు చేయించి గ్రామస్తుల కష్టాలు తీర్చిన సామ రూపేష్‌రెడ్డిని పలువురు అభినందించగా గ్రామస్తులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రేషన్ షాపు ప్రారంభించి డీలర్ అరవింద్‌తో కలిసి ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. రేషన్ షాప్ సబ్ సెంటర్‌ను మంజూరు చేసిన అధికారులకు రూపేష్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, యువ నాయకుడు ప్రమోద్‌రెడ్డి, నగేష్, గ్రామ పటేల్ ఆత్రం భీంరావ్, టేకం మోకాసి, కొడప జైతు, కొలాం సంఘం మండల అధ్యక్షుడు మడావి జంగు, కొడప జైతు, టేకం రాజు ఉన్నారు.

కల్తీ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

దుకాణాదారులు కల్తీ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రత్యూష అన్నారు. పట్టణంలోని హోటల్ మయూరిలో పలు కిరాణా షాపులు, బేకరీ యజమానులతో గురువారం సమావేశం నిర్వహించారు. కాలం చెల్లిన వస్తువులను విక్రయించవద్దని సూచించారు. నాణ్యాతా నిబంధనలు పాటించకుండా వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణ యజమానులు ప్లాస్టిక్ వినియోగించవద్దని సూచించారు.

ఉత్తమ సేవలకు అవార్డు



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ సెగ్మెంట్‌కు సంబంధించిన 108అంబులెన్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్ తిరుపతి ప్రథమ చికిత్సలో అత్యున్నత సేవలకు జిల్లా నుండి స్టార్ ఈఎస్‌టీ అవార్డును అందుకున్నారు. గురువారం క్లస్టర్ ప్రాజెక్ట్ మేనేజర్ మధుకర్, జిల్లా ఈఎంఈ లింగాచారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని తిరుపతి తెలిపాడు. కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లు అందజేత



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని జామ్ గ్రామంలో గురువారం నిర్మల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో అర్హులైన 40మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీ బస్ పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ టివి.రమణ, నిర్మల్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏఆర్.రెడ్డి, జామ్ గ్రామస్తులు దిలీప్, రవి, దివ్యాంగులు పాల్గొన్నారు.

భద్రత కోసమే సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-ఖానాపూర్

భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సిఐ సైదారావు, ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు. గురువారం మస్కాపూర్ గ్రామ మసీద్‌లో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో 4 సిసి కెమెరాలను ప్రారంభించారు. సెక్యూరిటీ నిమిత్తం ప్రజలు తమ ఇండ్లలో, షాప్‌లలో సీసీ కెమెరాలు అమర్చుకుంటే చాలా ఉపయోగం ఉంటుందని వారు తెలిపారు.

చంటిపిల్లలతో కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల నిరసన

- పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎంలకు 10నెలల పెండింగే వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఏఎన్ఎంలు తమ చంటిపిల్లల్ని ఎత్తుకొని నిరసన తెలియజేశారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చి సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాల్లో సమారు 500 మంది అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు పనిచేస్తున్నారన్నారు. ఏఎన్ఎంలు 24 గంటలు వసతిగృహాలకు, పాఠశాలలకు అందుబాటులో ఉండి ఆదివాసీ విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని తెలిపారు. వీరికి సెలవులు లేవని, వారాంతపు పండుగ సెలవులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కనీసం వీరికి ఉండడానికి వసతి సౌకర్యాలు కూడా సరిగా ఉండటం లేదన్నారు. వేతనాలలో పిఎఫ్, ఇఎస్ఐల కటింగ్ విషయంలో సరైన సమాచారం ఇవ్వడం లేదని, 10 నెలలుగా నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి, వేతనాలు ప్రతినెల 5లోపు చెల్లించాలని, థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ నుండి కాకుండా డిపార్ట్మెంట్ ట్రెజరీ ద్వారా నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తపాలా శాఖ ప్రవేశపెట్టిన రూ.10లక్షల ఇన్సూరెన్స్‌కు ఐటిడిఎ నుండి ప్రీమియం చెల్లించి కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఏఎన్ఎం యూనియన్ నాయకులు కమల, కామేశ్వరి, జంగుబాయి, శ్యామ్‌సుందర్, హంస, రంభ, గిరిజ, ఇందిరా, కవిత, యశోద, అనిత, సరోజ పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ భద్రాచలం జోన్

- ముగిసిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు
- బహుమతులు అందించిన ఎమ్మెల్యే, కలెక్టం



నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్ కేంద్రంగా హోరాహోరీగా జరిగిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో భద్రాచలం జోన్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచింది. మూడు రోజుల పాటు కేబీ ప్రాంగణంలో పోటీలు రసవత్తరంగా సాగాయి. పోటీలు గురువారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలన్నారు. లక్ష్యంతో కృషి చేస్తే విజయం సొంతం అవుతుందన్నారు. క్రీడల్లో ఓడిపోయామని బాధపడకుండా గెలుపుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆశ్రమాల్లో ఉన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఉట్నూర్ జోన్ రెండో స్థానంలో నిలిచింది. గెలుపొందిన క్రీడాకారులకు ట్రోపీలు, మెమోంటోలు, మెడల్స్ అందజేశారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ పార్థసారథి, నిర్మల్ జిల్లా గిరిజన క్రీడల అధికారి రమేశ్, వివిధ జిల్లాల పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.





వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం మరింత పెంచేలా విద్యా శాఖ కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం పట్టణంలోని బాలక్‌మందిర్ పాఠశాల కాంప్లెక్స్ మీటింగ్‌లో భాగంగా ఆంగ్ల ఉపాధ్యాయులకు బోధనపై సమావేశం నిర్వహించారు. తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఏ విధంగా పాఠాలు బోధించాలో ట్రైనర్లు వివరించారు. వీటిని కలెక్టర్ పరిశీలించి విషయ పరిజ్ఞానం గురించి ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. వచ్చే నాలుగు నెలలు చాలా కీలకమన్నారు. అందుకే భాష ఉపాధ్యాయులకు తరగతిలో ఏ విధంగా బోధించాలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులను ఏబీసీ ఇలా మూడు కేటగిరిల్లో విభజించి వెనకబడిన విద్యార్థులకు నవంబర్, డిసెంబర్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహించేల ప్రణాళికలు చేశామన్నారు. ఈ నెల 11న నాన్ లాంగ్వేజ్ ఉపాధ్యాయులు, తరువాత జిల్లా స్థాయిలో హెచ్‌ఎంలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పాత ప్రశ్న పత్రాలను విశ్లేషించాలని సూచించడంతో పాటు అభ్యస దీపికను ఆర్పీలతో తయారు చేసి స్కూళ్లకు పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను నిత్యం పాఠశాలకు పంపించాలని, పదవ తరగతి విద్యార్థికి చాలా ముఖ్యమైందన్నారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, హెచ్‌ఎం ఉర నిఖత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-బోథ్

సొనాల గ్రామంలో శ్రీ గురు సాహెబ్ చంద జిన్నింగులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తేమ విషయంలో అధికారులు సహకరించాలన్నారు. ఎకరానికి 15 క్వింటాల్ కొనుగోలు చేసే విధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం సీసీఐ అధికారులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ చందర్, సీపీఓ మనోజ్ ఠాక్రే, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిన్నింగ్ యజమాని చవాన్ కైలాష్, నాయకులు నారాయణరెడ్డి, సదానందం, సుధీర్‌రెడ్డి, ఇర్ల అభిలాష్, బత్తుల రమేష్, అభిలాష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. భారత దేశంలో ప్రతి ఏటా నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మార్నింగ్ వాకింగ్‌కు వచ్చిన వాకర్స్‌కు క్యాన్సర్ కారణాలు, రాకుండా ఎలా నిరోధించవచ్చు వంటి విషయాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ తరఫున ముద్రించిన కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణం రాజు, అధ్యక్షుడు కూనింటి చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల సరుకులను తనిఖీ చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్



ఆశ్రమ పాఠశాలకు సరఫరా చేస్తున్న సరకులను అధికారులు తనిఖీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ సాయి డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు అధికార్ల పర్యవేక్షణ లేకపోవటమేనని అన్నారు. వసతి గృహాల్లో సరఫరా చేస్తున్న కిరణ సరుకులను ఎలాంటి తనిఖీలు చేయకపోవటం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. పీఓ, ఏటీడీఓ, డీటీడీఓలు నిత్యం తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మెస్, కస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోనలు చేపడుతామన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-కడెం

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం తమదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిని క్వింటాలకు రూ.2320, సాధారణ గ్రేడ్ వరికి రూ.2300 కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే పంటలను అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నాయకులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారిశంకర్, ఉడుంపూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రావణ్, గ్రామ పెద్దలు బెడద సత్తన్న, మేకల శేఖర్, నాయకులు, కార్యకర్త పాల్గొన్నారు.

పత్తి పద్ధతిపై క్షేత్ర దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో రైతు వెంకటి పత్తి చేనులో పద్ధతిపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్ సహకారంతో అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు పైలెట్ ప్రాజెక్టు కింద పంట చెనును ఎంపిక చేశామని కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కె.రాజశేఖర్ తెలిపారు. అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు చేయడం వల్ల ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి పెరిగి గులాబీ రంగు పురుగు ఉత్పత్తి తగ్గించడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా బెడ్ సిస్టంలో బోయ సాళ్ల పద్ధతిలో పత్తి సాగు చేసినప్పుడు కాయతోల్లను కూడా నివారించవచ్చని పేర్కొన్నారు. కందిలో ఆశించు పురుగుల నివారణకు బ్లూ బెండ మైడ్ 50 మిల్లి లేదా వామ సైహి లీత్రిటీన్ 200 మిల్లీ లేదా ఏమామెక్టిన్ బెంజమెట్ 100 గ్రాములు పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ శివ చరణ్, వేద విత్తన సంస్థ అధికారులు నవీన్ రెడ్డి, ప్రశాంత్, ప్రాజెక్టు వైపీలు దిలీప్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

చలికాలం వ్యాధులపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-నార్నూర్

చలికాలం వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు వైద్య సిబ్బంది, ఆశాలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో ఆశాలకు చలికాలం వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆశాలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ వృద్ధులు చిన్న పిల్లలు స్వెటర్లు, టోపీలు ధరించే విధంగా వేడి ప్రదేశంలో ఉండేవిధంగా వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ లక్ష్మి, హెచ్ఈఓ రాథోడ్ తులసీదాస్, పీహెచ్ఎన్ఓ సుశీల, హెల్త్ సూపర్‌వైజర్, చౌహన్ చరణ్ దాస్, సత్యవ, గణేష్ కుమారి, వైద్య సిబ్బంది విలాస్, హిమబిందు, ప్రియాంక ఉన్నారు.

అమరుల ఆశయాల కొనసాగిద్దాం

నవతెలంగాణ-ఖానాపూర్

భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ ఎంఎల్‌మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐబీ ఆవరణలో అమరవీరుల వారోత్సవాలను నిర్వహించి ఘన నివాళులర్పించారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు అంకుష్ రావు, జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, గోరే బాయ్, వర్మ భీంరావ్, జైతూ, సుంగు, దేవరావు, చందు, మోహన్, శంభు, జన, బాదు, సోనేరావు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్, సీఆర్టీలకు వేతనాలు చెల్లించాలని సీఆర్టీల సంఘం రాష్ట్ర నాయకులు సోమేష్, గేడం శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సంఘ సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ గ్రామీణ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ప్రతి నెల చెల్లిస్తున్న మాదిరిగా సీఆర్టీ ఉపాధ్యాయులకు కూడా ప్రతి నెల వేతనాలు చెల్లించాలన్నారు. భద్రాచలం, ఏటూరు నాగరం, ఉట్నూర్, మన్ననూర్ ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రెండు వేల మంది సీఆర్టీను బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్వీసులను క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి చెక్ లిస్టు కూడా సిద్ధం చేశారన్నారు. జూనియర్ లెక్చరర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేశారని తమను విస్మరించారన్నారు. క్రమబద్ధీకరణ చేసి కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టైం స్కేల్‌తో క్రమబద్ధకరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీఆర్టీలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No.494 of 2024

Between:-
Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-I
....Disputant
//AND//
NARINENI RAJESH & Others
.....Opponents

To
OP-2 NANDEDAPU RAVINDER, S/o.LINGANNA, Age:54yrs., Occ: Record Assistant, Govt. High School (Boys), Khanapur, Emp. Code. 1339224, R/o.H.No.7-3-56/A, Bhagyanagar colony, Po.& Mdl.Nirmal, Dist:Nirmal-504106.
OP-4 SHAIK ANWAR, S/o. HAFEEZ, Age:51 yrs., Occ:Record Assistant, Govt. High School, Bhainsa, Emp.Code.1340261, R/o. H.No.2-3-11-8/B, Shaiksahapet, Po. & Mdl.Nirmal, Dist:Nirmal-504106

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. **Rs.12,76,013-00,** and the same is posted for your appearance in the said Court on the **26-11-2024 by 11:30 AM.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 06-06-2024
For SRI MANIRAM CHITFUNDS PVT LTD
Sd/-
Foreman for the Disputant
Mancherial-I Br.

కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ఒకరోజు దీక్ష

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- పరిష్కరించకపోతే సమ్మె : సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికుల పాలిట మరణ శాసనంలా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట టెంట్ వేసుకొని ఒకరోజు దీక్ష చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద భీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, కారోబార్, బిల్ కలక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ,నిరవధిక సమ్మె సందర్భంగా కార్మికుల టెంట్ ల దగ్గరకు వచ్చి పై సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు పరిష్కరించలేదన్నారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రి సీతక్క, కమీషనర్ తదితరులకు గత 11 నెలల కాలం లో పదుల సంఖ్యలో కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, ధర్నాలు,ఆందోళనలు చేసిన పట్టించుకోలేదన్నారు. మంత్రిని కలిసిన ప్రతి సందర్భంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని అన్నారు. కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రభుత్వం తో కీర్తించబడిన గ్రామ పంచాయతీ వర్కర్లకు పేరు మాత్రమే మిగిలిందని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన కార్మికులు మార్పు కోరి కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చుకుంటే, అంతకంటే దుర్మార్గంగా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై మరణించిన, గాయపడిన కార్మికులకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని వాపోయారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర వివక్ష చూపుతున్నదని అన్నారు. ఇదే పద్ధతి ప్రభుత్వం వ్యవహరిస్తే నవంబర్ 20 తర్వాత సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.గంగన్న, దుబాక రమక్క, నర్సమ్మ టి.గంగన్న, జిల్లా నాయకులు వాగారావ్, రఫీ, గంగయ్య, దేవుసింగ్, రాజు, వీలాష్, ప్రకాష్, సంతోష్, సూర్య పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-ఉట్నూర్



మహిళలను పారిశ్రామికవేతలుగా తీర్చిదిద్ది, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో ఇందిరా మహిళ శక్తి పేరటి కోడి పిల్లల పెంపక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి కేంద్రాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుందని, మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాయన్న, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్ : ఇందిర మహిళ శక్తి పథకం కింద రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం అన్నారు. గురువారం మహిళాశక్తి ద్వారా ఏర్పాటు చేసిన టీ పాయింట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగావృద్ధి చెందడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారంతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్, నాయకులు పరిమి సురేష్, నిమ్మల రమేష్, నేరెళ్ల సత్యనారాయణ, మెప్మా సిబ్బంధి పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న పత్తి కొనుగోళ్లు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతోందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం మార్కెట్ యార్డులో కొనుగోళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం తీసే విధానం, వాహనాల వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులు పత్తిని సీసీఐకు విక్రయించాలన్నారు. ఇంకా సమయం ఉందని పత్తిని ఆరబెట్టుకొని తీసుకురావాలని సూచించారు. పట్టాపాస్ బుక్ పుస్తకాలు లేని కౌలు రైతుల కోసం కల్టివేషన్ సర్టిఫికేషన్‌ను మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారి, ఆర్ఐ సంతకాలు చేసి సర్టిఫికేట్ ఇస్తారని తెలిపారు. వాటిని తీసుకోని పత్తిని విక్రయించాలన్నారు. ఇప్పటి వరకు సీసీఐ 1253 మంది రైతుల నుంచి పత్తిని కొనుగోలుచేసిందని తెలిపారు. పత్తి విక్రయానికి పట్టాదారు రావాల్సిన అవసరం లేదని, రక్త సంబంధికులు వచ్చిన సరిపోతుందన్నారు. రైతులు పత్తిని ఆరబెట్టి తెవాలన్నారు. కలెక్టర్ వెంట మార్కెటింగ్ ఏడీ గజానంద్, కార్యదర్శి మధుకర్ ఉన్నారు.

చెకుముకి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్-టౌన్



జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత అన్నారు. గురువారం పట్టణంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను డీఈఓ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిలో భాగంగా విద్యార్థి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష పాఠశాల స్థాయిలో అలాగే నవంబర్ 21న మండల స్థాయిలో, డిసెంబర్ 28న జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి డిసెంబర్ 14, 15, 16 తేదీలలో పట్టణంలో ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు కాంప్లెక్స్ హెచ్‌ఎంలు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నిర్వాహకులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎస్ రాజు, డీపీఆర్ఓ తిరుమల, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ పటాస్కర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.ఉమాకాంత్, పెంటపర్తి ఉషన్న, జిల్లా నాయకులు దాసరి బాబన్న, మెస్రం రాజు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

నవతెలంగాణ-తలమడుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. గురువారం మండలంలోని భరంపూర్, అర్లి(కె) గ్రామాలలో కుటుంబ సమగ్ర సర్వే ఇంటింటి గుర్తింపు నిర్వహించగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటిని సర్వే చేయించాలన్నారు. ఇందులో ఎన్యూమరేటర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అర్చన పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్ : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమానికి ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కౌన్సిలర్ కిషోర్ నాయక్ కోరారు. ఇంటింట సర్వేలో భాగంగా గురువారం 7వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్వే కోసం వచ్చే అధికారులకు వార్డు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డీటీ మంజుల, నాయకులు నిమ్మల రమేష్, పరిమి సురేష్ పాల్గొన్నారు.

కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటు

- బాధిత కుటుంబాలను పరామర్శించిన జాన్సన్ నాయక్



నవతెలంగాణ-ఖానాపూర్

పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలు మృతి చెందడం పార్టీకి తీరనిలోటని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం ఖానాపూర్ మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త స్కైలాబ్, మాజీ ఎంపీటీసీ కిషన్ సతీమణి గుగ్లావత్ శిలాబాయి, గోడలపంపు గ్రామానికి చెందిన బాకు కృష్ణ, కట్ల రాజమల్లు తండ్రులు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన వారి ఇండ్లకెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. అనంతరం గోసంపల్లె బీఆర్ఎస్ కార్యకర్త పస్పాం రాజు తండ్రి ఇటీవల కిడ్నీ సంబంధిత శస్త్రచికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గంగారంని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-కడెం

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దస్తురాబాద్ హెచ్ఈఓ శైలేంద్ర కన్నయ్య అన్నారు. గురువారం మండలంలోని పాండ్వాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సమతుల్య ఆహార పదార్థాలు, వ్యక్తిగత పరిశుభ్రత, చర్మ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పీహెచ్‌సీ దస్తురాబాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో సమతుల్య ఆహారపార్థాలు ఉండేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, ఆశా వర్కర్ వనజ, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

మరాఠీ మీడియం నకిలీ సర్టిఫికెట్స్‌తో డీఎస్సీ ఉద్యోగాలు



నవతెలంగాణ-బేల

మరాఠీ మీడియం నకిలీ సర్టిఫికెట్స్‌తో డీఎస్సీలో ఉద్యోగాలు పొందారని మరాఠీ మీడియం డీఎస్సీ అభ్యర్థులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మరాఠీ మీడియంలో నకిలీ సర్టిఫికెట్స్‌తో డీఎస్సీ ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్స్‌లను రీ వెరిఫికేషన్ చేయాలన్నారు. అసలు డీఎస్సీ జీఓలను జిల్లా విద్యాధికారి పరిగణలోకి తీసుకోలేదని అందుకే లోకల్ అభ్యర్థులను కాకుండా నాన్ లోకల్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిగణలోకి తీసుకొని హడావిడిగా పోస్టింగ్‌లు ఇచ్చారని ఆరోపించారు. కలెక్టర్ చొరవ తీసుకోని మరాఠీ మీడియంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్స్‌ను రీవెరిఫికేషన్ చేయాలని కోరారు. మరాఠీ మీడియంలో చదువుకున్న తాము తెలంగాణ రాష్ట్రంలో కేవలం టీచర్ ఉద్యోగాలకు మాత్రమే అర్హత ఉందని, మిగితా ఏ నోటిఫికేషన్ వచ్చిన దానికి అర్హత లేదన్నారు. అలాంటిది ఇందులో కూడా మోసం జరిగిందన్నారు. మరాఠీ మీడియంలో ఉద్యోగాలు పొందిన కొందరు నాన్ లోకల్ వారు ఉన్నారన్నారు. తప్పుడు వెరిఫికేషన్ చేసిన అధికారులపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున్న నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల మరాఠీ మీడియం డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



నవతెలంగాణ-కడెం

ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భరోసానివ్వాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా కడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇటీవల నమోదైన కేసులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, పోలీస్‌స్టేషన్ ఆవరణ, నిర్వహణ బాగుందని ఎస్సై, సిబ్బందిని అభినందించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన పలువురు పోలీస్ స్టేషన్ సిబ్బందికి రివార్డ్‌లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ సైదారావు, కడెం ఎస్సై ఎం.కృష్ణ సాగర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీల ఏర్పాటుకు పకడ్బందీగా చర్యలు

నవతెలంగాణ-కెరమెరి



నర్సరీల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ అంజత్ పాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మొక్కల సంరక్షణకు ట్రీ గార్డ్స్ తదితర అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, ధరమ్‌సింగ్, సోము హిరలాల్, ఉల్లాస్ పాల్గొన్నారు.


రోడ్డుపై మహిళ ప్రసవం

నవతెలంగాణ-బెజ్జూర్



మండల కేంద్రంలో రోడ్డుపై మహిళా ప్రసవించింది. బెజ్జూరు గ్రామానికి చెందిన గర్భిణీ గుర్లె అనూషను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేందుకు అనూష అత్తమ్మ లక్ష్మి ఆటో కోసం ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో పురిటినొప్పులు అధికమై అనూష రోడ్డుపై ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. రోడ్డుపైనే ప్రసవించడంతో స్థానికులు గమనించి మహిళా చీరను చాటు కట్టారు. స్థానికులు మహిళలు ఆశా వర్కర్ శ్రీరామ వైశాలికి సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకొని 102 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకెళ్లారు.

సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని మండల విద్యాధికారి రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని చెడువాయి జిల్లా పరిషత్ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన పాఠశాల స్థాయి ప్రశ్నాపత్రాలను జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు రాజ కమలాకర్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని, విజ్ఞాన శాస్త్రంలో ప్రావీణ్యతను పెంచుకోవాలని శాస్త్రీ ఆలోచనలు, పరిశీలన శక్తిని పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించి పాఠశాల స్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఈనెల 21న నిర్వహించే మండల స్థాయి చెక్కుముఖి టాలెంట్ టెస్ట్‌కు పంపించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్, సంతోష్, తాజ్ పాషా, శిల్పా, సునీత, అబ్దుల్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జంగు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన అమూల్య, ముత్తుబాయి, అనిత, మౌనిక, ఇంద్రజ, అలేఖ్య, అనలక్ష్మి, పల్లవి రేపటి నుంచి 10వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జరిగే ఎస్జీఎఫ్ అండర్ 14 హ్యాండ్బఆల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి, గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కోచ్‌లు అరవింద్ విద్యాసాగర్, తిరుమల్, హెచ్‌డబ్ల్యూఓ సాయిబాబా పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం పెరటి కోళ్లను జిల్లా ఐకేపీ అధ్యక్షురాలు పోర్తెటి శ్రీదేవి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సారయ్యలు పంపిణీ చేశారు. బెజ్జూర్ ఇందిరా క్రాంతి పదం దివ్య జ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో 60 మందికి పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ పెరటి కోళ్లతో స్వయం సహాయక సంఘాల సభ్యులు అభివృద్ధి చేందాలన్నారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీడీఓ గౌరీ శంకర్, టీజీబీ మేనేజర్ సత్య కిరణ్, ఏపీఎం మోహన్‌లాల్, సీసీలు భద్రయ్య, పద్మ, తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాతో అనుబంధం విడదీయరానిది



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాతో రెండు సంవత్సరాల అనుబంధం మర్చిపోలేనిదని బదిలీపై వెళ్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్ అన్నారు. రెండు సంవత్సరాల నుండి జిల్లాలో విద్యుత్ శాఖ ఎస్ఈగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంగా ఆయన స్థానంలో నూతన ఎస్ఈగా వరంగల్ నుండి జిల్లాకు వచ్చిన శేషారావును సన్మానించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధికారి మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా కృషి చేస్తానని, సిబ్బందికి అన్ని విధాలా అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీఈ లు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

18 నుండి డైట్ ఫైనల్ లెస్సన్ టీచింగ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని డైట్ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫైనల్ లెస్సన్ టీచింగ్ ప్రాక్టీస్ ఈనెల 18 నుండి 29 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయభాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు సమయసారని పాటించాలన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు మరో అవకాశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో అర్హత కలిగి రానున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు చేసుకొని వారికి మరో అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్డీఓ లోకేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23 నుండి డిసెంబర్ 9లోపు పట్టభద్రులు ఫామ్ 18, ఉపాధ్యాయులు ఫామ్ 19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన కలెక్టర్



ఆసిఫాబాద్ : సర్వేను పరిశీలించి సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన సమగ్ర సర్వేను కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పట్టణంలోని సందీప్‌నగర్ కొనసాగుతున్న సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్‌ల ప్రకారం ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని, సర్వే చేసిన ప్రతి ఇంటికి మార్క్ చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కౌటాల : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే గురువారం కొనసాగుతుందని ఎంపీడీఓ కోట ప్రసాద్ తెలిపారు. ఈ సర్వే ఈ నెల 30 వరకు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా సర్వే సమయంలో ఉపాధ్యాయులు సెలవు పెట్టవద్దని మండల విద్యాశాఖాధికారి గావుడె హనుమంతు తెలిపారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సర్వేపై నిర్లక్ష్యం చేస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హెచ్చరించారు. సర్వేకు ఇంటి యజమాని సర్వే ఎన్యూమరేటర్లకు సహకరించాలని కోరారు. ఇంటి యజమాని అన్ని వివరాలను సంబంధిత అధికారికి తెలియలన్నారు.

సిర్పూర్(టి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పూర్తి వివరాలతో సమగ్ర సమాచారాన్ని కుటుంబ సభ్యులను అడిగి తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని లోనవెల్లి, పారిగాం, వెంకటరావుపేట, టోకిని, లక్ష్మీపూర్ గ్రామాలలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ తీరును పరిశీలించి ఎన్యూమరేషన్ బ్లాక్‌ల ప్రకారం ఎన్యూమరేటర్లకు కేటాయించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి సందేహాలున్న టీం సభ్యులను, సూపర్‌వైజర్ల సలహాలు సూచనలు అడిగి తెలుసుకోవాలన్నారు.


పెంచికల్‌పేట్ : మండలంలోని గ్రామపంచాయతీలో ఇంటింటి కుటుంబ సర్వే రెండవ రోజు గురువారం గ్రామంలోని ఇండ్ల గుర్తింపులో భాగంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అతికిస్తున్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా సర్వే చేయాలని ఏఎస్ఓ దామోదర్ ఎన్యూమరేటర్లకు సూచించారు. ప్రతి గ్రామంలో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డీఆర్‌డీఓ దత్తారాం అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్విప్‌లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఓటరు నమోదపై అవగాహన కల్పించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటు హక్కు ద్వారానే మనకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే స్వతంత్రం ఉంటుందన్నారు. బీఎల్ఓ లేదా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతరులకు కూడా దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటరు నమోదు అవగాహనకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎస్‌బీఎం ఎంఐఎస్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ, ఏపీఓ శ్రావణ్ కుమార్, ఈసీ మోసిన్, టీఏలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా గ్రంథాలయంలో పాఠకులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం గ్రంథాలయంలో పాఠకులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. భవనానికి విద్యుత్, సానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రంథాలయం పరిధిలోని అన్ని కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని, ఆర్ఓ ప్లాంట్ ద్వారా పాఠకులకు శుద్ధ జలాన్ని అందించాలని సూచించారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సదానందం, టీజీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మొబైల్, ఇంటర్‌నెట్ సేవలు విస్తరించాలి

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్‌నెట్ సేవలు విస్తరించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి బీఎస్ఎన్ఎల్, టీఫైబర్, పంచాయతీరాజ్, రోడ్డు భవనాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, సివిల్ సప్లయి అధికారులతో మొబైల్ ఇంటర్‌నెట్ సేవలు విస్తరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ అందించే అనేక రకాల సేవలు ఇంటర్‌నెట్ సౌకర్యంపై ఆధారపడి ఉన్నాయన్నారు. మొబైల్ ఇంటర్‌నెట్ సేవలు లేకపోవడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పేదలకు రేషన్ బియ్యం పంపిణీతో పాటు పెన్షన్లు పంపిణీ లాంటి పథకాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. దీని నివారణ కోసం జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మొబైల్, ఇంటర్‌నెట్ సౌకర్యాలు విస్తరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. టవర్‌ల ఏర్పాటు కోసం అటవీశాఖ అనుమతితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ తీర్మాణాలు, ఆర్వోఎఫ్ఆర్ అనుమతులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని తిర్యాణి, బెజ్జూర్, దహెగాం, లింగాపూర్ మండలాల్లో కొన్ని టవర్ల నిర్మాణం పూర్తయిందని వాటికి వెంటనే కనెక్షన్లు అందించాలని ఆదేశించారు. కార్యక్రమం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలివ్వాలి

నవతెలంగాణ-రెబ్బెన



సింగరేణిలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్, సేల్ఫీకింగ్ కార్మికులకు సెమీస్కిల్ వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి కొయ్యడ సాగర్ గౌడ్ అన్నారు. గురువారం బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమిస్కిల్డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా సీహెచ్‌పీ ఓసీపీ బెల్టుపై పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ సెల్ఫీ కింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగిన విధంగా సెమిస్కిల్డ్ వేతనం చెల్లించాలని, టన్నల్, 30 అడుగుల ఎత్తులో పనిచేస్తున్న వారికి చట్టపకారం 20 శాతం అదనపు వేతనం చెల్లించాలన్నారు. దుమ్ముధూళిలో నిత్యం ప్రమాదాల మధ్య పనిచేస్తున్న కార్మికులకు అన్ స్కిల్డ్ వేతనం ఇస్తున్నారన్నారను. 18 రోజుల సమ్మె సందర్భంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి కూడా ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మస్కు భీమేష్, కొమ్మ ఆశన్న, జంగాపల్లి శంకర్, సురేష్ కుమార్, వేణుగోపాల్, మస్కు తిరుపతి పాల్గొన్నారు.

9,10న ప్రత్యేక ప్రచార దినాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఓటర్ నమోదు సవరణల కోసం ఈ నెల 9,10 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్డీఓ లోకేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజులు నియోజకవర్గంలోని బీఎల్ఓలు వారివారి పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉండాలని, నూతన ఓటర్ల నమోదు కోసం ఫామ్-6, అభ్యంతరాలకు ఫామ్-7, సవరణలకు ఫామ్-8 ద్వారా చేయడం జరుగుతుందని, 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఈనెల 28లోపు ఆర్డీఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

26లోపు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే ఇంటర్‌మీడియట్ పరీక్షల కోసం ఈనెల 26లోపు ఆయా కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు రూ.520, ఒకేషనల్ విద్యార్థులు రూ.750 చెల్లించాలని, రూ.100 అపరాధ రుసుముతో డిసెంబర్ 4 వరకు, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 11 వరకు, రూ.1000 అపరాధ రుసుముతో డిసెంబర్ 18 వరకు, రూ.2000 అపరాధ రుసుముతో డిసెంబర్ 27 లోపు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అవినీతిని అడ్డుకుంటే పురోగతి సాధించవచ్చు

నవతెలంగాణ-రెబ్బెన



అవినీతిని అడ్డుకుంటే అన్ని రంగాల్లో పురోగతి సాధించవచ్చని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులు, అధికారులకు తన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో విజిలెన్స్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమగ్రత సంస్కృతి-దేశ పురోభివృద్ధి అంశంపై శిక్షకులు కిషోర్ బగాదియ ఉపాన్యసించారు. అవినీతి ప్రభావం వ్యక్తులు, సమాజం, సంస్థ చివరకు దేశ అభివృద్ధిపై ఎలా ప్రభావం చూపుతుందో వివరించారు. అవినీతిని అడ్డుకుంటే అన్నిరంగాలు పురోగతి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం కె.రాజమల్లు, ఏరియా ఇంజనీర్ భీంరావ్ జాడే, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ ఆర్.తిరుపతి, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

పుస్తకం మంచి స్నేహితుడు లాంటిది

నవతెలంగాణ-దహెగాం



మంచి పుస్తకం మంచి స్నేహితుడు వంటిదని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మండలంలోని కుంచవెల్లి ప్రాథమిక పాఠశాలలో మోడల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వలన పిల్లలకి ఆలోచన, ఊహ శక్తి, కొత్త పదాలు తెలుసు కోవచ్చు, సృజనాత్మక శక్తిని పెంచడం ద్వారా వారు కొత్త పుస్తకాలు రాయవచ్చని తెలిపారు. ఈ లైబ్రేరిలో సుమారు 800 (తెలుగు, ఇంగ్లీషు)పుస్తకాలు, రీడింగ్, బీరువా, కార్పెట్స్, చిత్రాలు వేయడానికి సామగ్రి అందచేశారన్నారు. ఈ సందర్భంగా రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె పోచయ్య, ఉపాధ్యాయులు సీఆర్పీలు సంతోష్, రూమ్ టూ రీడ్ మండల కోఆర్డినేటర్స్ పల్లె వెంకన్న, పంచాయతీ సెక్రటరీ రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా రాథోడ్ సుభాష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ మండల విద్యాధికారిగా రాథోడ్ సుభాష్ అదనపు బాధ్యతలు చేపట్టారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న సుభాష్‌కు విద్యా శాఖ మండల విద్యాధికారిగా ఉత్తర్వులు జారీచేయగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ మండలంలో విద్యా వ్యవస్థలో చక్కని మార్పుల కోసం కృషి చేస్తానని తెలిపారు. బడుగు వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటు పడతానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సంతోష్, సోను పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ ఎన్నికను గురువారం మండల కేంద్రంలో హనుమాన్ మందిరంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాచకొండ నాగేశ్వరరావు సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో మండల అధ్యక్షునిగా తోట నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి చంద్రశేఖర్, కోశాధికారిగా తంగడిపల్లి సంతోష్, మండల యువజన విభాగంలో యువజన అధ్యక్షునిగా తంగడిపల్లి మహేష్, కోశాధికారిగా పైడి విజయ్, ప్రధాన కార్యదర్శిగా బుద్ధ సప్తె ఎన్నికయ్యారు. కాగా నూతనంగా ఎన్నికైన కమిటీని జిల్లా కమిటీ సన్మానించారు. అదే విధంగా ఎన్నికకు మండలానికి వచ్చిన సందర్భంగా జిల్లా అధ్యక్షునితో పాటు జిల్లా కమిటీని మండల కమిటీ శాలువాలతో సన్మానించింది.

గంజాయి సాగు చేసిన వ్యక్తికి జైలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గంజాయి సాగు చేస్తున్న వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ జిల్లా జడ్జీ ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూరు సీఐ రమేష్ తెలిసిన వివరాలు ప్రకారం సిర్పూర్ (యు) మండలం పగిడి గ్రామనికి చెందిన ఆత్రం అమృత రావు తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తుండగా 2021లో కేసు నమోదు అయింది. నిందితునిడి కోర్టులో ప్రవేశపెట్టగా గురువారం నిందితుడికి పై శిక్ష విధిస్తూ జడ్జీ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. నిందితులకు శిక్ష పడేలా చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీతో పాటు ఇతర అధికారులు అభినందించారు.

వైద్య ఉద్యోగులకు ఇంటి స్థలాలివ్వాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని వైద్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఐఎన్టీయూసీ 3194 సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఎంతో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. అనేక చోట్ల ఉండడానికి సరైన నివాస దొరకడం లేదన్నారు. వైద్య సిబ్బందికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఐజాక్, కార్యదర్శి కోటేశ్వర్, జిల్లా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యుడైస్ ప్లస్‌లో ఉన్న సందేహాలను తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సందెహాలను సవరించేలా చూస్తామని ఎంఈఓ గావుడె హనుమంతు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుడైస్ ప్లస్ పోర్టల్‌పై సందేహాలను తెలుసుకున్నారు. జిల్లా సెక్టోలర్ అధికారి అబిద్ అలీతో కలిసి ఉన్నత పాఠశాల కౌటాలను సందర్శించి పోర్టల్‌లో ఎలా పొందుపర్చాలి, ఏమైనా పొరపాటు జరిగితే ఎలా సవరణలు చేయాలనే దానిపై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అలాగే మండల విద్యవనరుల కేంద్రంలో ప్రయివేట్ యాజమాన్యాలకు తగు సూచనలు చేశారు.

పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని వివిధ పాఠశాలల అభివృద్ధి పనులను మండల విద్యాశాఖ అధికారి హెలెన్ దారతి పర్యవేక్షించారు. గురువారం మండలంలోని జెండా వెంకటాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల గంపలపల్లిలో డీఎంఎఫ్‌టీ నిధుల కింద పాఠశాల అభివృద్ధికి మంజూరైన పనులను మండల విద్యాధికారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అనంతరం ఎఫ్ఎల్ఎస్‌లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జ్యోతి, ఉపాధ్యాయురాలు సీహెచ్ మంజుల, సీఆర్‌పీ ప్రణీత్ కుమార్, రూమ్ టు రీడ్ కోఆర్డినేటర్ భవాని పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఇంధన్‌పల్లి విద్యార్థులు

నవతెలంగాణ-జన్నారం



ఈ నెల 6న ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో జరిగిన జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంధన్‌పల్లి విద్యార్థులు ప్రతిభ కనభరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, పీడీ శివ నూరి తిరుపతి తెలిపారు. అండర్-17 విభాగంలో జడ్పీఎస్ఎస్ ఇంధన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఈ సాయి కుమార్, హర్షిత్‌లు ఎంపికైనారని తెలిపారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఈ నెల 8 నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రెజ్లింగ్ పోటీలకు అచలాపూర్ విద్యార్థులు

నవతెలంగాణ తాండూర్

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ అచలాపూర్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీడీ సాంబమూర్తి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 బాయ్స్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో తాండూరు మండలం అచులపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అభిరామ్, 7వ తరగతి చదువుతున్న రిత్విక్‌ల జోనల్ స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 8 నుంచి 10. వరకు వీర అభిమన్యు వ్యాయామశాల, గంగపుత్ర సంఘం, జియాగూడ హైదరాబాద్‌లో నిర్వహించే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి ఉమాదేవి ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్, భాస్కర్, రవి, .శ్రీనివాస్ అభినందించారు..

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని తుమారాం గోపిక రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శైలజ తెలిపారు. ఇటీవల అదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన అండర్-17 కోకో పోటీల్లో జోనల్ స్థాయిలో సత్తాచాటిందని అన్నారు. ఈ నెల 8 నుంచి 10 వరకు ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పీడీ కె రామ్మోహన్‌రావు ను, విద్యార్థిని గోపికను, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

శిఖం భూములు కొనుగోలు చేసి నష్టపోవద్దు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

చెరువు, శిఖం భూములను కనుగోలు చేసి నష్టపోవద్దని ఇరిగేషన్ డీఈ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని గంపలపల్లి గ్రామ శివారులో చెరువు, భూమిని ఇరిగేషన్ డీఈ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిఖం, ఎఫ్‌టీఎల్ భూములను కొనుగోలు చేయొద్దని, అమ్మకాలు తెలిపారు.

సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ

